## పిటిషన్ వివరాలు:

ఉచిత/అందుబాటులో ఉన్నత విద్య

చిన్న వయసులో పెళ్ళికోసం ఒత్తిడి ఉండొద్దు

నిబంధనలు పెరుగుతాయి, అత్యాచారాలు / రేప్ లు పెరుగుతాయి, మరింత కఠినమైన పర్యవేక్షణ

హక్కుల ఆధారిత విద్యను పాఠశాల విద్యలో భాగం చెయ్యాలి

హక్కుల ఆధారిత విద్యను పాఠశాల విద్యలో భాగం చెయ్యాలి

వీధుల్లో హింసను ఆపాలి & పాఠశాలల్లో లైంగిక వేధింపులు ఆగాలి

వివాహ వయసు పెంచితే బాల్యవివాహాలు పెరుగుతాయి, కుటుంబాలు అతికష్టమ్మీద 18 ఏళ్ళ వయసు వచ్చేవరకు ఆగుతున్నారు, అదే 21 సం.లకి పెంచితే అప్పటి వరకు వారు అస్సలు ఆగరు

బాలబాలికలు బహిరంగంగా కలవగలగాలి, స్వేచ్ఛగా మాట్లాడుకోగలగాలి, వారు కావాలనుకుంటే సహజీవనం సాగించగలగాలి, కోరుకుంటే వివాహం చేసుకోగలగాలి అని కోరుకుంటున్నాము. యువజనులకి ఈ హక్కులు ఉండాలి, ఇప్పుడైతే ఇవేవీ మాకు లేవు

మేము తల్లులం అవ్వాలని అనుకోకపోతే ఆ విషయం మా సహచరులతో / భాగస్వాములతో చర్చించగలగాలి

సురక్షితమైన రవాణా సదుపాయం ద్వారా అందుబాటు పెంచడం

సంబంధాలను మరియు మా లైంగికతను సురక్షితంగా, గౌరవంతో శోధించనివ్వండి / అన్వేషించనివ్వండి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత విద్య అవకాశాలు పెరగాలి

సమాజం బాలికలకి విలువనివ్వాలి, మా అభిప్రాయాలకి విలువనివ్వాలి

నా శరీరంపట్ల ఎటువంటి సంకోచం, బిడియం లేకుండా నా నియంత్రణ

లింగ వివక్షకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి

**బాలికల కనీస వివాహ వయసు 18 నుండి 21 సం.లకు మార్చడం మాకొద్దు / మేం ఒప్పుకోం**

భారత ప్రభుత్వం ప్రస్తుతం బాలికల కనీస వివాహ వయసుని 18 నుండి 21 సంవత్సరాలకి పెంచాలని చూస్తోంది. దీనికి ప్రతిస్పందనగా దేశంలోని 15 రాష్ట్రాలనుండి సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మేము, 2500 మంది యువజనులం మా ఆలోచనలని పంచుకోడానికి ఒక్కదగ్గరకి వచ్చాం. ఈ ప్రక్రియ మొత్తాన్ని 96 సామజిక సేవా సంస్థలు కలిసి చేపట్టాయి.

మీలో కొందరికి ఇది ఒక గొప్ప ప్రగతిశీల మార్పుగా అనిపిస్తుండొచ్చు. కాని మేము, యువజనులం, ఇది ఏమాత్రం ప్రగతిశీలమైందని అనుకోవట్లేదు.

ఈ మార్పుపట్ల మాకున్న భయాలను, ఆందోళనలను ఇక్కడ పంచుకుంటున్నాం:

1. కనీస వివాహ వయసు పెంచడంవల్ల బాలికలకు విద్య అందుబాటు మెరుగుపడదు. అలాగే మా ఇళ్ళకి సమీపంలో సురక్షితమైన, నాణ్యమైన మరియు ఉచిత విద్య ఇంకా అందుబాటులోకి రాలేదు.

2. కనీస వివాహ వయసు పెంచడంవల్ల ఇష్టపడి పరస్పర అంగీకారంతో సంబంధంలో ఉండే యువజనులపై ఒత్తిడి, హింస పెరగడంతోపాటు వారు నేరస్థులుగా పరిగణించబడతారు.

3. వివాహ వయసు పెంచడం మా తల్లిదండ్రుల ఆలోచనల్ని మార్చలేదు. అలాగే మమ్మల్ని (బాలికల్ని ) ఒక బరువుగా భావించి చిన్నవయసులోనే లేదా బలవంతంగా పెళ్ళిళ్ళు చేయడాన్ని ప్రోత్సహించే సామాజిక నియమాలలో కూడా ఎటువంటి మార్పూ రాదు.

4. వివాహ వయసును పెంచడం మాకు గౌరవప్రదమైన పని మరియు మా నైపుణ్యాలను పెంచుకునే అవకాశాలను కూడా అందించదు.

దీని బదులు మేము కోరుకుంటున్నది ఏంటంటే:

1. అర్థవంతమైన విద్యా హక్కు

2. నిర్ణయాలు జరిగే అన్ని వేదికలలో మేమూ భాగస్థులమై మా ఆలోచనల్ని వినిపించే హక్కు

3. లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం, మానసిక ఆరోగ్యపు హక్కు మరియు మా శరీరాలపై మా అధికారపు హక్కు

4. అనుకూలమైన ఉపాధి అవకాశాలను పొందే హక్కు

మా ఈ పిటిషన్ పై సంతకం చేయడం ద్వారా కనీస వివాహ వయసును పెంచే ప్రతిపాదనను ఆపడం, దానిబదులు మా యువజనుల డిమాండ్లను సాకారం చేయమని స్త్రీ, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖను అడగడంలో మాతో కలవండి.

పిటిషన్ ను మీ కామెంటుతోపాటు సంతకం చేయండి, మీ నెట్ వర్క్ సభ్యులకు, సంస్థలకు షేర్ చేయండి, విధానకర్తలకు / విధాన నిర్ణేతలకు హ్యాష్ ట్యాగ్ లు

#YoungVoiceson Marriage మరియు

#knowwhatWEwant లతోపాటు ఈ క్రింది ట్విట్టర్ హ్యాండిల్స్ కు రాయండి.

@PMOIndia – Prime Minister's Office / ప్రధానమంత్రి కార్యాలయం

@smritiirani – Minister, WCD / WCD మంత్రివర్యులు

@JaitlyJaya - టాస్క్ ఫోర్స్ చైర్ పర్సన్: జయ జైట్లీ

క్రింది ఇ-మెయిల్ IDలను ఉపయోగించి సంబంధిత అధికారులకు / విధాన నిర్ణేతలకు రాయండి.

PMO: https://......................

MWCD: min-wcd@gov.in

నివేదికకు లింక్: (need to add the link.......)

మా ఇ-మెయిల్ (మాకు కాపీ పెట్టగలరు): cwc@pobox.com